18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 20 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వ సిద్ధం





ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 21వ తేదీ నుండి మార్చి ఆరవ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించ బడుతున్నాయి. రెండు నెలలు నుండి ప్రముఖులకు ఆహ్వానలు పంపిణీ కార్యక్రమాలు జరుగు తున్నాయి. భారతదేశం వివిధ రాష్ట్రాలలో ప్రజా ప్రతినిధులు. అధికారులు. అనాధికారులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పవిత్ర ఉత్సవాలల్లో పాల్గొంటున్నారు. శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. దేవస్థానం ఈవో టీ బాపిరెడ్డి ఇతర ప్రాంతాల్లోని శివయ్య భక్తులకు ఆహ్వానలు అందించడం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ వంటి ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సంవత్సరం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మికంగా సమృద్ధిగా, సాంస్కృతికంగా వైభవంగా నిర్వహించ బడనున్నాయి, భారతదేశం నలు మూలలు నుండి వేలాది మంది భక్తులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు ఆకర్షించనున్నాయి. శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలు. చారిత్రాత్మక గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కూడా భక్తి పూర్వకంగా, ఉత్సాహ పూర్వకంగా జరుపుకో బడనున్నాయి. ఈ మహోత్సవాల ల్లో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చా రణలు, సాంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు. ప్రవచనాలు నిర్వహించ బడతాయి, ఇవి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శివయ్య భక్తులకు దైవాను భూతిని పెంపొందించేందుకు తోడ్పడతాయి. భక్తులు సౌకర్యార్థం భద్రత, జన సందోహ నిర్వహణ, సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విస్తృత ఏర్పాట్లు చేయబడు తున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. ఈ బ్రహ్మోత్సవాలు భక్తులకు సానుకూల శక్తి, ఐక్యత, దైవ కృపలను అందిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి మహోత్సవాలు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి భావనను పెంపొందించేందుకు, ప్రాంతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను పునరుద్ధరించేందుకు ఒక మహత్తర దృశ్యంగా నిలవనున్నాయి. సర్వత్రా

మిగతా 2

# ఏపీలో టెక్నాలజీ ఆధారిత ఆధ్యాత్మిక సేవలు



- ఆధ్యాత్మిక పర్యాటకంలో అగ్రగామిగా వెలుగొందుతున్న ఆంధ్రప్రదేశ్
- ఎఐ వంటి టెక్నాలజీ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడే
- హారీ పోర్టర్ కథలు, ఎవెంజర్స్ ఎండ్ గేమ్ ల కంటే మన పురాణగాధలే మిన్న
- అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్, ఎక్స్‌పో (ITCX) 2025 ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేష్

## ప్రపంచానికే ఆదర్శం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఎపి ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి ఆషా కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్, ఎక్స్‌పో (ITCX) 2025 ముగింపు కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సానుకూల నాయకత్వం పరివర్తనాత్మక మార్పును తీసుకురాగలదనడానికి ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు నిదర్శనం. వేంకటేశ్వర నిత్య అన్నదాన పథకాన్ని తిరుమలలో 6 ఏప్రిల్ 1985న ప్రారంభించారు, ఈ పథకాన్ని నందమూరి తారక రామారావు కోటి కార్పస్ ఫండ్‌తో ప్రతిరోజూ 2వేల మంది యాత్రీకులకు అన్నదానంతో ప్రారంభించారు. ప్రస్తుతం ప్రతివారం సాధారణ రోజుల్లో 1,59,500, వారాంతాల్లో 2,05,000

మిగతా 2

# బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు జగన్ మానుకోవాలి

- తన హయాంలో రైతులను విస్మరించి ఇప్పుడు నీతి కథలు
- టిడిపి నాయకుడు మధుసూదన్ రాయల్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను పరిపాలించిన రోజుల్లో రైతులను విస్మరించి నేడు నీతి కథలు చెప్పడం ఆయనకే చెల్లిందని టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ ఎద్దేవా చేశారు. బుధవారం టిడిపి నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసులను బట్టలు ఊడదీస్తాం, సప్త సముద్రాల వెనక దాగున్న వదిలి పెట్టమని పోలీసు అధికారులను, సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి మానసిక పరిస్థితి ని ప్రజలు పరిశీలిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో అందరూ ఒకటేనని చట్టం ముందు సమానమైన చర్యలు ఉంటాయనే విషయం తెలియదా అంటూ ప్రశ్నించారు. గతంలో జగన్ చేసిన తప్పిదాలలో రాష్ట్ర మొత్తం పరిశీలించే 11 సీట్లకు మాత్రమే పరిమితం చేసిన విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. కరోనా సమయంలో మాస్కులు లేవని చెప్పిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను బేడీలు వేసి అరెస్టు చేసి రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లిన సంగతిని కూడా ప్రజల గమనించారని, కుటుంబ సమస్యలు కూడా పరిష్కరించుకోలేకపోగా చెల్లి తమ తల్లిపై కేసును నమోదు చేయించి కోర్టులో వాద్యాల నడుపుతున్న జగన్ ప్రజల ఆదరణ ఎప్పుడో కోల్పోయాడని, ఇప్పటికే అనేకమంది వైసిపి కీలక నేతలు కూడా పార్టీని వీడిపోతుంటే అసహనంతో పార్టీని నిలబెట్టుకోవడానికి పడరాన్ని పాట్లు పడుతున్న జగన్ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడం అనాగరికమని పేర్కొన్నారు. మిర్చి యార్డులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు జగన్ పరిపాలనలో ఐదేళ్లలో ఎప్పుడైనా పరిశీలించారా అని ప్రజలు గమనించాలని కోరారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం పాలక పార్టీని ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతో బుధవారం మిర్చి యార్డుల పరిశీలించి రైతులకు అన్యాయం జరుగుతుందంటూ ప్రకటించిన జగన్ రైతుల భూములపై ఆయన ఫోటోతో శిలాఫలకాలు ఎందుకు వేయించారు వాటికైన ఖర్చు ఎంత ఆ ఖర్చు ప్రభుత్వ ఖాతాలో ఎందుకు ఖర్చు చేశారు. ఇవన్నీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది కాబట్టే నేడు నీతి కథలు వల్లిస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్న జగన్ రానున్న కాలంలో పార్టీని విలీనం చేసే పరిస్థితి రానుందని మధుసూదన్ రాయల్ తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో. మోహన్ నాయుడు, నూరుల్లా అనిల్ రాయల్ సయ్యద్, బాషా, నూర్ భాషా, జగదీష్, ముబారక్, రాం పల్లి, బాబు, నూర్ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# నా భూమి నాకు ఇప్పించండి.. విద్యుత్ టవర్ ఎక్కిన రైతు...

- "తహశీల్దార్ హామీతో టవర్ దిగిన బాధితుడు"





**పెనుమూరు, మేజర్‌న్యూస్:** నా భూమి నాకు ఇప్పించండి అంటూ ఓ రైతు విద్యుత్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఈ సంఘటన పెనుమూరు మండలం గుంటుపల్లి పంచాయతీ పరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వేణుగోపాలపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం అనే రైతు తన అనుభవంలో ఉన్న 20 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన ఓ మహిళ పట్టా చేసుకున్నారని. దీంతో సుబ్రహ్మణ్యం రైతు తన భూమిని ఇప్పించాలంటూ బుధవారం గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ టవరికి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు సుబ్రహ్మణ్యం వివరాల మేరకు గుంటుపల్లి పంచాయతీ సర్వేనెంబర్844 ఏ1 లో ఒక ఎకరా 90 సెంట్లు భూమి ఉన్నదని అది మా తాతల ముత్తాతల కాలం నుండి అది మా సొంత భూమిని, దీనికి ఆనుకుని ఉన్న 844/3 ప్రభుత్వ డీకేడి భూమి 20 సెంట్లు కలిగి ఉందని 20 సెంట్లు భూమిలో గత 60 ఏళ్లుగా తమ అనుభవంలోనే ఉండగా ఈ స్థలంలోనే పట్టుపురుగు సాగు చేసేందుకు ఒక రేకులు షెడ్డు, వ్యవసాయ సాగుకై బోరు కూడా వేయడం జరిగిందని, అయితే గత మూడు నెలల క్రితం ఈ భూమిలో వ్యవసాయ పనులు చేస్తుండగా మా గ్రామానికి చెందిన వెంకట్ వెంకటాద్రి భార్య విజయమ్మ ఈ స్థలం మాది అంటూ ఈ స్థలంపై పూర్తి హక్కులు పట్టా మాకే ఉందంటూ తెలపడంతో ఏమి తోచి నేను గత మూడు నెలలుగా జిల్లా కలెక్టర్‌కి, రెవెన్యూ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపాడు. తాను సాగు చేస్తున్న భూమి వేరే వాళ్లకు పట్టా ఎలా ఇచ్చారని అధికారుల పై ఆయన తీరా ఆవేదన వ్యక్తం చేశానని అయినా తన సమస్యను పట్టించుకోకపోవడంతో తాను ఆత్మహత్య చేసుకునేందుకు కూడా వెనకాడనంటూ సమీపంలో ఉన్న విద్యుత్ టవర్ ఎక్కడ జరిగిందని తెలిపాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పెనుమూరు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని చేరుకున్న అధికారులు ఎంత నచ్చచెప్పినా పట్టించుకోలేదు, ఒక గంట పాటు టవర్ ఎక్కిన రైతు సుబ్రహ్మణ్యం కిందకు దిగేందుకు నిరాకరించాడు. దీంతో పెనుమూరు తహసీల్దాస్ శ్రావణ్ కుమార్ అదే స్థలంపై భూ పట కలిగి ఉన్న విజయమ్మను పిలిపించి విచారించడం జరిగింది. దీంతో టవర్

మిగతా 2

# గూడూరులో అక్రమ గ్రావెల్ దందా

- రెవెన్యూ దాడులు
- వాహనాలు స్వాధీనం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరులో ఇష్టా రాజ్యంగా పగలు, రాత్రి తేడా లేకుండా రెచ్చిపోతున్న గ్రావెల్ దందా దారులపై రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేసి కళ్లెం వేశారు. బుధవారం గూడూరు పట్టణ శివారులోని జగనన్న లేఔట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్, మట్టిని జెసిబి తో తవ్వి తరలిస్తున్న వాహనాలను గూడూరు మండల తాసిల్దార్ ఆదేశాలతో విఆర్ఓ, సిబ్బంది గుర్తించి రెండు ట్రాక్టర్లను, జెసిబిని స్వాధీనం చేసుకొని గూడూరు రూరల్ పోలీసులకు అప్పగించారు.

మిగతా 2

## నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ నేత రెడ్డి వారి గురువారెడ్డి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తిరుపతిలో అధికారిక కార్యక్రమాలల్లో పాల్గొన డానికి విచ్చేశారు. వారికి రేణిగుంట విమానాశ్రయంలో తెలుగుదేశం నాయకులు. అధికారులతో కలిసి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఘన స్వాగతం పలికారు.

## 25 వార్డులో నీటి సమస్య పరిష్కారానికి కృషి

**- మున్సిపల్ 25 వార్డు అభ్యర్థి లోకేష్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ 25 వార్డు లక్ష్మీపురంలో ప్రజల నీటి సమస్య తీర్చడానికి నూతన పైపు లైన్ ను వేయనున్నట్లు మున్సిపల్ 25 వార్డు అభ్యర్థి లోకేష్, తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం బీసీ కాలనిలో నీళ్ల సమస్య ఎక్కవ ఉండటడంతో ఈ సమ స్యను పెద్దలు ఎమ్మెల్సీ శ్రీకాంత్ దృష్టికి, కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మునిరత్నం, కుప్పం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి వారి సహకారంతో బుధవారం లక్ష్మీపురం మున్సిపల్ 25 వార్డు అభ్యర్థి లోకేష్, బాబునగర్ గౌరప్ప ఆధ్వర్యంలో బీసీ కాలనికి పైపుల లైనుల పని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ అంబేద్కరిస్ట్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశిష్ట సేవలందించిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్,ఉమ్మడి కూటమి ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన తర్వాత డా. పెదపూడి విజయకుమార్ మొట్టమొదటిసారిగా గురువారం సాయంత్రం చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఇతర సిబ్బందితో ఎస్సీ కార్పొరేషన్ లోన్లపై, పథకాలపై సమీక్ష నిర్వహించునున్నారని జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో తెలిపారు. చైర్మన్‌తో పాటు రాష్ట్ర డైరెక్టర్ పొన్న యుగంధర్, డైరెక్టర్లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత సోదరులు, వివిధ సంఘాల నాయకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జనసేనపార్టీ నుండి రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ విజయ్ కుమార్‌కి జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు అందరూ ఆహ్వానం పలకాలని కోరారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నేపథ్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దళితుల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకురాబోతున్నారని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో కోరారు.

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి సుస్వాగతం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** కేంద్ర గ్రామణాభివృద్ధి, కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కు బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కలసి ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రిని స్వాగతించారు. శ్రీకాళహస్తీరా స్వామీ అమ్మ వార్ల దర్శనానికి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమల శెట్టి నరేష్, బగీర్తి వెంకటేష్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్, కఠికం చంద్రా శేఖర్ రాయల్, కనపర్తి రవి తేజ రాయల్, కునాటి నాగరాజు, రాజనాల, సజ్జులు హరీష్ రాయల్, సూర బిందు కుమార్, భరత్ నాయుడు, యతీష్, శ్రీపురం సుధాకర్, గిరిధర్ సాయి, నానీ తదితరులు పాల్గొన్నారు.



## "స్టేమీ" గుండెకు భరోసా గురించి అవగాహన

**పూతలపట్టు మేజర్ న్యూస్:** పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టమీ గుండెకు భరోసా గురించి ప్రజలకు అవగాహనను డాక్టర్ ప్రియాంక, ఎంబిబిఎస్, డాక్టర్. ప్రవీణ, ఎంబిబిఎస్., మెడికల్ ఆఫీసర్స్ మరియు డాక్టర్. కుమార రాజ, డాక్టరు. వేంకటేశ్వర రావు, వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పి. కొత్తకోట వారు సంయుక్తంగా కలిసి అవగాహన కల్పించారు. తదుపరి పోస్టర్లను, ఫాంప్లేట్లను ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, నూర్జహాన్, హెల్త్ సూపర్ వైజర్, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు. గుండె జబ్బులున్న వారు తీవ్ర మైన గుండె జబ్బులు వచ్చినప్పుడు దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ కి పిలుచు కుని రాగలగితే వెంటనే ఇసిజి చేసి హార్ట్ ఎటాక్ వచ్చే సూచనలు కనిపించిన వెంటనే "టెనెక్ట్ ప్లేస్" ఇంజెక్షన్ ను వెంటనే ఇస్తారు. ఈ ఇంజెక్షన్ ఖరీదు రూ. 45,000. దీన్ని ఉచితంగా వేస్తారు. ఈ ఇంజెక్షన్ కుప్పం, పలమనేరు, నగరి, పుంగనూరు, సామాజిక ఆరోగ్య కేంద్రంలు సదుమ్, వి. కోట, పి.కొత్తకోట, బంగారు పాళ్యం, కార్వేటి నగరం, పెనుమూరులలో ఈ ఇంజెక్షన్లు ఉచితంగా వేస్తారు.



# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సాయినగర్ గ్రామపంచాయతీలో బుధవారము ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డి.వి. రమణ మాట్లాడుతూ చాలామంది తమ ఇళ్లు లేదా ఆఫీసులపై సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటుంటారని అది చాలా ఖర్చుతో కూడుకున్నదని తెలియజేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ తరహా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోడానికి ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సబ్సిడీ అందించనుందని తెలియజేశారు. ఇంటి పైకప్పులపై సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందించనున్నదని అన్నారు. ఈ పథకంలో ఒక కిలోవాటుకు 70 వేల రూపాయలు కాగా ఇందులో 30000 సబ్సిడీ రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. అలాగే రెండు కిలోవాట్ల సామర్థ్యానికి 1.40 లక్షలు కాగా ఇందులో 60 వేల రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తారు. అలాగే 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థకు మొత్తం ఖర్చు 1.95 లక్షలు కాగా కేంద్ర ప్రభుత్వం 78 వేలు సబ్సిడీ అందిస్తుంది. మిగిలిన మొత్తాన్ని స్యూరిటీ లేకుండా బ్యాంకులు లోన్‌ల రూపములో ఇస్తాయి. గ్రామ పరిధిలో నివాసముంటున్న ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారందరికీ ఈ పథకం పూర్తి ఖర్చులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలియజేశారు. పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరు ఈ పథకంలో భాగస్వాములు కావాల్సిందిగాను తద్వారా తమ విద్యుత్ వినియోగ ఖర్చుల నుండి ఉపశమనం పొందవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా సంఘమిత్ర అమ్ములు కుమారి మాట్లాడుతూ లబ్ధిదారులు వారి ఇంటి విద్యుత్ వినియోగాన్ని బట్టి రూఫ్ టాప్ సామర్థ్యాన్ని ఎంపిక చేసుకోవచ్చని తెలియజేశారు. 1 కిలోవాట్ కు 30 వేలు, 2 కిలోవాట్లకు 60 వేలు 3 కిలోవాట్లకు గరిష్టంగా 78 వేలు రాయితీ లభిస్తుంది. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి టి. శ్రీలేఖ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, సంఘమిత్రాలు, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా సంఘ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్‌కు జనసేనల నాయకుల వినతి

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించాలని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు ఏపీ మాల వెల్ఫేర్ కోపరేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ వినతి పత్రం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ కార్వేటి నగరం మండలం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు , మరుగుదొడ్లకు 25 తలుపులు, కాంపౌండ్ వాల్ , 100 ట్రక్కులు గ్రావెల్ కొరకు, రాజుల కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మోడల్ స్కూల్ చేయుట కొరకు. శుద్ధగుంట ఏ ఏ డబ్ల్యూ వాసులకు నూతన ఇళ్ళ నిర్మాణం గురించి టి కే యం పేట హెచ్ డబ్ల్యు భూమిలేని నిరుపేదలకు, పాలసముద్రం మండలం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్లే గ్రౌండ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు, పెనుమూరు మండలం, గొల్లపల్లి గ్రామ నివాసి జగదీష్‌కు మెరుగైన వైద్య సహాయం కొరకు స్పందించి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలియజేసి, రాజుల కండ్రిగ ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్ చేయడానికి అప్రూవల్ ఇచ్చిన చిత్తూరు కలెక్టర్ వారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, కార్వేటినగరం మండల అధ్యక్షులు విజయ్, జనసేన సీనియర్ నాయకులు చందు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, యువజన కార్యదర్శి కోదండన్, కార్వేటి నగరం మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, చిరంజీవి పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శివాజీ సర్కిల్ వద్ద శివాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. శ్రీకాళహస్తి బేరివారి మండపం వద్ద విద్యార్థులతో ఏర్పాటు చేసిన ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా చత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మి భాయ్ వేషధారణలో ఉన్న చిన్నారులను చంద్రప్ప అభినందించారు. ఈ కార్యక్రమంలో ది స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రావు పవర్, సంఘ పెద్దలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## MUNICIPAL CORPORATION :: TIRUPATI

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e- Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the Work | No. of Works | ECV amount In Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No: 02, Recall & 222 to 264/GEN/24-25/TO, Date : 18-02-2025 | Providing Thermoplastic painting, Restoration of UDS line, Repairs and maintenance of Motors, Laying of CC patches, S/D and fixing of Pillor cock, Laying of Roofing sheets, Repairs to MEPMA Building, Hiring of Excavators, Repairs and painting for play items, S/D of Street lighting and Motors & specials, Providing barbed wire fencing, Swatch Survekshan painting works, Temporary CI sheet boundary, Laying of CC patches, S/D of 60 lts Bins, Laying of HDPE pipeline, Construction and extension of CC drains Removal of silt, Drilling of bore, replacement of UGD and providing third party (RFP) | 53 Works | 319.21 |
| TOTAL | | 53 Works | 319.21 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e- Procurement market place: https://tender.apeprocurement.gov.in

**Sd/- Commissioner, Municipal Corporation, Tirupati**

# కూటమి ప్రభుత్వానికి నిద్రలేని రాత్రులే - ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలపై అవిశ్రాంత పోరాటాలకు శ్రీకారం చుట్టి కూటమి ప్రభుత్వానికి నిద్రలేని రాత్రుల్ని మిగుల్చుతామని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీ మాట్లాడారు. వైసీపీ ఉద్యమాలకు భూమన కరుణాకరరెడ్డి రాజకీయ అనుభవం ఎంతో దోహదం చేస్తుందన్నారు. తిరుపతిలో ఇటీవల కాలంలో ఎప్పుడూ చూడని అమానవీయ ఘటనల్ని చూశామన్నారు. రౌడీలతో పోలీసులు కలిసిపోయి ప్రజాస్వామ్యంపై దాడి చేశారని విమర్శించారు. తిరుపతి దుర్ఘటనపై హైకోర్టు మొదలుకుని సుప్రీంకోర్టు వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నడుచుకున్న ఏ ఒక్కర్నీ విడిచిపెట్టే ప్రశ్నే లేదని ఆయన హెచ్చరించారు. ఎవరైతే తనతో పాటు వైసీపీ ప్రజాప్రతినిధులపై దాడికి పాల్పడ్డారో, వాళ్లందరినీ కటకటాలపాలు చేసే వరకూ పోరాటం సాగుతుందన్నారు. తన సోదరుడు భూమన అభినయ్‌తో కలిసి న్యాయపోరాటం చేస్తామన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల దృష్టికి తిరుపతిలో జరిగిన దుర్ఘటనలను తీసుకెళ్లినట్టు ఆయన చెప్పారు. దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అసాంఘిక శక్తుల అరాచకాల వల్ల తిరుపతి నగర పవిత్రతకు, ప్రశాంతతకు భంగం కలుగుతోందని వాయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోడానికి బస్సులో వెళుతున్న తమపై కూటమి గూండాలు, అలాగే పోలీసులు కలిసి దాడి చేశారన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. అప్రజాస్వామిక విధానాలపై భూమన కరుణాకరరెడ్డి నేతృత్వంలో సాగిస్తున్న పోరాటం విజయం సాధిస్తామనే నమ్మకం వుందన్నారు. ఇవాళ ఎవరైతే బాధ్యతలు తీసుకుంటున్నారో, వాళ్లంతా బాధ్యతాయుతంగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తారనే ఆశాభావాన్ని గురుమూర్తి వ్యక్తం చేశారు.





# వైకాపా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**తిరుపతి రెవెన్యూ , మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ కళ్యాణ మండపంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంకు హాజరైన భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, తిరుపతి ఇంఛార్జ్ భూమన అభినయ్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తుని మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి చేస్తున్న అరాచకాలుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తోంది, ఈ పోరాటానికి తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నే స్ఫూర్తి . స్థానిక సమస్యలు పైన రానున్న రోజుల్లో మరింత ఉద్యమం చేస్తాం. 26 శాతం (ఎన్. పి. ఏ) మొండి బకాయిలు ను 9 శాతంకు తగ్గించారు తిరుపతి టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయ చంద్ర రెడ్డి, ఈరోజు ఆయనపై చౌక బారు ఆరోపణలు చేస్తున్నారు. తిరుపతి నగర వైకాపా అధ్యక్షుడుగా మల్లం రవి చంద్రారెడ్డి, టౌన్ కార్య వర్గం నాయకులు చేత ప్రమాణ స్వీకారం చేయించిన భూమన అభినయ్‌రెడ్డి. డాక్టర్ శిరీష, మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న పాలనలో ఈనెల ఏ పథకం వస్తుంది అనేది చర్చ జరిగేది, ఈరోజు ఎవరిని, అరెస్టు చేస్తారు, రేపు ఎవరిని అరెస్టు చేస్తారో అనేది చర్చ జరుగుతోంది. సిపాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ మాట్లాడుతూ డిప్యూటి మేయర్ ఎన్నికలు సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం అపహాస్యం చేసింది. రాష్ట్రంలో ఎక్కడ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను తిరిగి మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకునేంత వరకు ప్రజలు పక్షాన పోరాటాలు చేస్తాం, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు మోసం చేస్తున్న తీరును ఎండగడతాము.

# కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట : కమిషనర్

**కుప్పం, మేజర్‌న్యూస్ :** పట్టణంలో పారిశుధ్యానికి పెద్ద పీట వేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన కుప్పంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పట్టణంలో పారిశుధ్య పనులతో పాటు సుందరీకరణ పనులు సైతం వేగంగా సాగు తుంది. ఇప్పటికే పట్టణం లోని పలు కూడలిల వద్ద, ప్రధాన రహదారికి మధ్యలో పచ్చని చెట్లు పెంచడం, ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం వంటి పనులను చేపట్టారు. అలాగే కొన్ని సంవత్సరాలుగా పూడిపోయి, నిరుపయోగంగా మారిన కాలువలను పూడిక తీసి, ఆధునీకరించి ఉపయోగంలోనికి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నార్త్ ప్యాలెస్ రోడ్డు, ఆర్‌విఎం వీధి ప్రాంతాలలో కాలువల పూడికతీత పను లను నిర్వహించారు. ఈ పనులను పురపాలక సంఘం కమిషనర్ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న ప్రతి కాలువ లోను పూడిక తీత పనులు నిర్వహిస్తామని, మరో 10 రోజులలో ఈ పనులు పూర్తి చేసి, పట్టణంలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.



# మల్టీపర్పస్ ఇండోర్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** బుధవారం మధ్యాహ్నం విద్యా శాఖ, ఐ.టి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి యువజన సర్వీసుల శాఖా మాత్యులు మండిపల్లి రాంప్రసాద్, శాప్ డైరెక్టర్ అనిమిని రవి నాయుడు, ఎంఎల్ఏ పులివర్తి నాని, ఆరని శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, చీఫ్ విప్ శ్రీకాంత్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మల్టీపర్పస్ ఇండోర్ హాల్ ను ప్రారంభించడానికి బయల్దేరి వెళ్లారు.





# సంప్రదాయ బద్ధంగా బోయకొండ గంగమ్మకు లక్ష కుంకుమార్చన

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు లక్ష కుంకుమార్చనను సంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే వేద పండితులు గోవర్ధన శర్మ ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణ నిర్వహించారు. అనంతరం లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల పుష్పాలతో అలంకరించినటువంటి ప్రత్యేక స్థలంలో బోయకొండ గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని గురించి వివిధ పూజలు చేశారు విగ్రహం ముందు దంపతులను కూర్చున్న బెట్టి లక్ష కుంకుమార్చనను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్ష కుంకుమార్చనకు దంపతుల నుంచి విశేష స్పందన లభించింది 142 మంది దంపతులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి లక్ష కుంకుమార్చన కావించారు అనంతరం ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఉభయ దారులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలందించారు.



# శ్రీవారిని దర్శించుకున్న ఏపీ మంత్రి సుభాష్

**తిరుమల, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల కాలంలో టీటీడీలో పాలన గాడిన పడిందన్నారు ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు మంత్రి సుభాష్. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో మంత్రికి వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో సామాన్య భక్తుల కోసం సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. లడ్డూ, ప్రసాదాల నాణ్యతపై ఎప్పటికీ అప్పుడు అభిప్రాయ సేకరణ టీటీడీ చేపడుతోందని భక్తులు టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.



# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్ దంపతులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. కార్య నిర్వణాధికారి టి. బాపిరెడ్డి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మేధా గురుదక్షిణా మూర్తి సన్నిధానం వద్ద కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి చిత్ర పటాన్ని అందజేశారు. దేవస్థానం వేద పండితులు పౌరోహితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇరుగులంలో మహాశివరాత్రి గోడపత్రిక ఆవిష్కరణ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇరుగుళం శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయ మహాశివ రాత్రి ఉత్సవాలకు సంబంధించి గోడ పత్రికలను ఆలయ ధర్మకర్త,ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.బుధవారం ఆలయ ప్రాంగణంలో పలువురు శివ భక్తులతో కలిసి మహాశివరాత్రి గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 25,26,27 మూడు రోజులు పాటు మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఫిబ్రవరి 25వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు నందీశ్వరునికి ప్రదోష పూజలు, 6 గంటలకు గణపతిపూజ, అంకురార్పణం, ధ్వజారోహణం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 26న ఉదయం 8 గంటలకు రుద్రాభిషేకం, సాయంత్రం నాలుగున్నరకు శివ పార్వతుల కళ్యాణోత్సవం,రాత్రి 9 గంటలకు గ్రామోత్సవం,అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భావ పూజలు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు శాంతికాల పూజ,10 గంటలకు ధ్వజఅవరోహణ,11 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## వైకాపా నాయకుడు యల్లా చెంచు పుట్టబాబుకు జన్మదిన శుభాకాంక్షలు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని, వైయస్ ఆర్సీపీ సీనియర్ నాయకులు, ఈశ్వరవాక సచివాలయ మాజీ కన్వీనర్ చిట్టమూరు మండలం కోతలగుంటకు చెందిన యల్లా చెంచు పుట్టబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వెనకబడిన సామాజిక తరగతుల వర్గానికి చెందిన ఆయన వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీయే ప్రాణంగా, క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.కరుడుగట్టిన వైసిపి అభిమానిగా పేరు తెచ్చుకున్న ఆయన ఈశ్వరవాక పంచాయితీలో పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా పని చేశారు.బుధవారం పుట్టబాబు పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్సీపీ నాయకులు,స్నేహితులు, బంధువులు పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కలకాలం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పలువురు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, పూలమాలలు,శాలువాలతో సన్మానించి,సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మైనార్టీ లకు అండగా ఉంటాం చల్లా రామచంద్ర రెడ్డి



**పుంగనూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఏర్పాటు చేసిన అంజుమాన్ కమిటీ సమావేశంలో బుధవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ముస్లింల పై దాడులు, దౌర్జన్యాలను తప్పుడు కేసులుబనాయించారన్నారు. ముస్లిం సోదరులపై గత వైయస్ఆర్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులకు,బేధరక టిడిపి పార్టీకి అండగా వుంటు వచ్చారని రాష్ట్రం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం లకు అండగా ఉంటున్నారు అన్నారు. ఇటీవల పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డ్ బిల్ పాస్ చేసారు,కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుముస్లిం సోదరుల అభివృద్ధికి కట్టుబడి వున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో సివిరెడ్డి, పోలీస్ గిరి, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష, సద్దాం, సమీపతి యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ భీమ గాని పల్లి మాజీ సర్పంచ్ రమణ నియోజకవర్గ వడ్డెర సంఘ అధ్యక్షుడు సుబ్రమణ్యం ప్రసాద్ స్వామి కోలాటం వెంకటరమణ మోపురి మోహన్ హరి రాంబాబు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాల లబ్దిదారుల ఎంపికకు 21న ఇంటర్వ్యూలు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలో బీసీ కార్పొరేషన్, ఇతర కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల మంజూరుకు ఈ నెల 21 న ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు 21 న మధ్యాహ్నం 1 గంటకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని అన్నారు. స్వయం ఉపాధి రుణాలకు ప్రభుత్వం బ్యాంకర్లకు 49 యూనిట్లు మంజూరు చేయగా మండలంలో 314 లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. అలాగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇన్ కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, బ్యాంకు అకౌంట్ బుక్, విద్యార్హత రికార్డులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని రావాలని అన్నారు.

## యూనిక్ ఐడిని ఓటీపీతో నమోదు చేసుకోండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రైతు సేవా కేంద్రాల్లో రైతు గుర్తింపు సంఖ్య కోసం వివరాలను రైతు ఓటీపీతో కూడా నమోదు చేసుకోవచ్చునని మండల వ్యవసాయా ధికారిని సుధారాణి తెలిపారు. ఆమె బుధవారం గానుగచింత గ్రామపంచాయతీ, కల్లావారి పల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు యూనిక్ ఐడీ మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో ఆన్ లైన్ చేసుకోవాలన్నారు. స్థానికంగా అందుబాటులో లేని రైతులు ఓటీపీతో కూడా నమోదు చేసుకోవచ్చున్నారు. దీని ద్వారా ప్రతి రైతుకు రైతు విశిష్ట గుర్తింపు నెంబర్ వస్తుందన్నారు. ఆధార్ కార్డు తరహాలో ప్రతి రైతుకు యూనిక్ ఐడీ ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలు, ఆర్థిక సహాయం, ఈ యూనిక్ ఐడీ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పీఎం కిసాన్, పెట్టుబడి సాయం, పంట భీ, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, యంత్రాలు, అన్నదాత సుఖీభవ, పంట రుణాలపై వడ్డీ రాయితీ యూనిట్ ఐడీ ద్వారానే వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్, రైతు సహాయ కేంద్రం ఇంచార్జి వెంకటరమణ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కె సి పల్లిలోఅగ్నిప్రమాదం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలోని రామసముద్రం మండలం కే. సి. పల్లి, గ్రామంలో బుధవారం అగ్నిప్రమాదం జరుగుతున్నదని తెలియడంతో ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేశారు వారు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో సుమారుగా లక్ష రూపాయలు వరకు నష్టం జరిగి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బందిసుబ్రహ్మణ్యం, పి. ప్రసాద్, జి.వెంకట రమణ, కే.మోహన్ బాబు పాల్గొన్నారు.

# మైనర్ బాలికని గర్భవతిని చేశారంటూ తల్లి పోలీసులకు ఫిర్యాదు

**- గర్భవతి కావడానికి రబ్బాని, చినబాబులే కారణమాంటూ ఫిర్యాదు...**

**- ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు...**



వెంకటగిరి, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా వెంకటగిరిలో సమాజం సిగ్గుపడే దారుణ ఘటన చోటు చేసుకుంది. అభం శుభం తెలియని వయసు నుంచి అంటే ఆరవ తరగతి చదివికునే సమయం నుంచి 10 వ తరగతి వచ్చే వరకు రబ్బాని అనే కామాందుడు చేతిలో ఆ చిన్నారి చితికిపోయింది. ఓ వైపు తల్లితో సహజీవనం చేస్తూనే కూతురి జీవితంతో చెలగాటమాడాడు. మైనర్ బాలికకి పాఠశాల సెలవులు దొరికినపుడు ఇంటికి వస్తే కామందుడి (రబ్బాని) చేతిలో నలిగిపోయేది. రబ్బాని తనపై ఇలా పదే పదే లైంగిక దాడికి పాల్పడుతుండటంతో విషయం తల్లికి చెప్పేస్తాను అని మైనర్ బాలిక చెప్పడంతో కామాందుడి మాటలకి ఏమి చేయాలో తెలియక మనసులో కుమిలి కుమిలి ఏడ్చుకుంది. ఈ విషయం ఎవరికైనా ఎక్కడైనా చెప్పావంటే మీ అమ్మని వదిలేస్తానని, మీ అమ్మని నేను వదిలేస్తే మమ్మల్ని పోషించే వారే ఉండరని భయపెట్టి అభం శుభం తెలియని చిన్నారిని గర్భవతిని చేశాడు. ఇది ఇలా జరుగుతుంటే మైనర్ బాలికకి వరుసకు మామ అయిన చినబాబు అనే వ్యక్తి కూడా మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి గర్భవతి కావడానికి కారణమాయ్యడని మైనర్ బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు రబ్బాని, చినబాబు లపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు పథకాలను ఒక రైతు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ప్రసన్న లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రైతు విశిష్టత సభ్యత నమోదును తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ ఆన్లైన్ నమోదు కోసం రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ మొబైల్ నెంబర్‌తో రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా రైతు విశిష్టత నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ ప్రక్రియ ద్వారా రైతులకు పిఎం కిసాన్ పథకం, అన్నదాత సుఖీభవ, వంటి సంక్షేమ పథకాలకు ఈ ఆన్లైన్ పథకం ఎంత ఉపయోగపడుతుందని ఆమె రైతులకు వివరించారు. అనంతరం పెనుమూరు, స్వామి రెడ్డి పల్లి, పులికల్లు పంచాయతీ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సాగు రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో సాగుతున్న వరి పంటలో పంట సాగులో మెలకువలను, సూచనలు ఇచ్చారు. వ్యవసాయ సిబ్బంది రైతు విశిష్టత సభ్యత నమోదు సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కై హౌమ్ మల్టీ బ్రాండెడ్ ఫర్నిచర్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బుధవారం ఉదయం చిత్తూరు నగరం లోని స్థానిక కట్టమంచి నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్కై హౌమ్ మల్టీ బ్రాండెడ్ ఫర్నిచర్ షోరూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ వారు మదనపల్లిలో గడిచిన 20 ఏళ్లుగా శివ ఫర్నిచర్ అండ్ హౌం డెకరేషన్స్ ద్వారా నాణ్యమైన ఫర్నిచర్‌ను అందించడం జరిగిందన్నారు. విక్రయాల్లో అనుభవమున్న స్కై హౌమ్ సంస్థ చిత్తూరులోనూ షోరూమ్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆ ఆ సంస్థ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కొనుగోలుదారులకు నాణ్యమైన ఫర్నిచర్ ను సరసమైన ధరలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, షోరూం నిర్వాహకులు రాజేష్, జయసుధ, నర్మద తదితరులు పాల్గొన్నారు.



## సుబ్బరత్నమ్మ కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని వెంకట రామాపురం గ్రామానికి చెందిన సుబ్బరత్నమ్మ కర్మక్రియలకు మండల నాయకులతో కలిసి హాజరైన పులివర్తి నాని, సుబ్బరత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీల పట్టివేత




**గుడిపాల మేజర్ న్యూస్:** . జిల్లాఎస్పీ మణికొండ చందోల్ ఆదేశాల మేరకు గుడి పాల ఎస్సై రామ్మోహన్ తన పోలీస్ బృందంతో బుధవారం గొల్లమడుగు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా చిత్తూరు నుండి తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి రెండు లారీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. లారీలతోపాటు, ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వము ఇంటి అవసరాల కోసం ఇసుకను ఉచితంగా అందుబాటులోకి తేవడం జరిగింది . దీన్ని కొంతమంది అక్రమ మార్గాలలో పొరుగు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు అలాంటివి ఎవరైనా చేస్తూ ఉంటే నిలిపివేయాలని సూచించారు. అక్రమ మార్గాలలో ఇసుక పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే వారిని వెంటనే అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. అలాంటివారు మండలంలో ఎవరైనా అక్రమ మార్గాలలో ఇసుకను సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తేవాలని ఎస్సై తెలిపారు. వారి వివరాలను గోప్యంగాఉంచుతామని రామ్మోహన్ తెలిపారు.

## బస్సులో ప్రయాణిస్తూ వ్యక్తి మృతి



**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్ న్యూస్:** బస్సులో ప్రయాణిస్తూ గుండె పోటుకు గురై అయ్యప్ప (45) అనే వ్యక్తి మృతి చెందాడు. శ్రీకాళహస్తి నుండి తడ వెళుతున్న కాళహస్తి ఆర్టిసి డిపో బస్సు ఎక్కిన అయ్యప్ప తడకు టికెట్ తీసుకొని ప్రయాణిస్తున్న సందర్భంగా బి.ఎన్ కండ్రిగ కారణి మిట్ట వద్ద ఒక్కసారిగా గుండె పోటుకు గురై మృతి చెందాడు. మృతుడు అయ్యప్ప కాళహస్తి మండలం మాదవమాల దళిత వాడ అని ఆధార్‌లో ఉంది.సమాచారం అందుకున్న వరదయ్యపాలెం పోలీసులు వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొని వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# వల్లభనేని వంశీకి వత్తాసు పలుకుతున్న జగన్

## - టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేసిన అరాచకాలకు వత్తాసు పలుకుతున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్ర కుమార్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి అరాచక వాదులు అంటే వల్లమాలిన ప్రేమాభిమానాలు అని తెలిపారు. అందులో భాగంగానే అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ అయిన వల్లపనేని వంశీ అంటే అంత ఇష్టం అని, సత్యవర్ధన్ అనే ఒక దళిత యువకుడ్ని కిడ్నాప్ చేసి దౌర్జన్యం చేసి తీవ్రంగా హింసించి తప్పుడు స్టేట్మెంటు ఇప్పించి వేధించిన వల్లభనేని వంశీ అరెస్టై జైల్లో ఉంటే ఆయన్ను పరామర్శించడానికి వెళ్లడం రాష్ట్ర ప్రజలను ఆశ్చర్య పరుస్తోందన్నారు. మీడియాతో మాట్లాడుతూ వల్లభనేని వంశీ అమాయకుడని, చంద్రబాబు నాయుడు సామాజిక వర్గంలో ఒక అందగాడని ఆయనను ఎదగనీకుండా చేయడం కోసమే, చంద్రబాబు, లోకేష్ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారని మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గన్నవరం లోని టిడిపి కార్యాలయం పై100 మందిని పంపి దాడి చేయించి అక్కడ విధులు నిర్వహిస్తున్న, దళిత యువకుడు సత్య వర్ధన్ ను గాయపరచడం, కార్యాలయంలో కంప్యూటర్లను , ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం బయట వాహనాలను తగలబెట్టడం రాష్ట్ర ప్రజలంతా చూశారని, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత ఆ కేసు పైన విచారణ ప్రారంభం కావడంతో వల్లభనేని వంశీ సత్య వర్ధన్ ను కిడ్నాప్ చేయించి అతనిపైన దాడి చేయించి బెదిరించి తనిచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకుంటున్నట్లుగా భయపెట్టి స్టేట్మెంట్ ఇప్పించి తద్వారా తాను ఆ కేసు నుండి బయటపడడానికి ప్రయత్నం చేశారు. ఆ కిడ్నాప్ సంఘటనకు సంబంధించిన వీడియోలు కూడా బయట రావడం జరిగిందని, వాస్తవాలను వక్రీకరిస్తూ జగన్మోహన్ రెడ్డి వంశి అమాయకుడు అంటూ మీడియా ముందు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించే పోలీస్ అధికారులను బట్టలూడదీస్తానని, రిటైర్ అయినా వదిలిపెట్టనని సప్త సముద్రాలకు అటువైపు ఉన్నా కూడా తీసుకొచ్చి బట్టలూడదీస్తానని బహిరంగంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు యువరాజు పాల్గొన్నారు.

## రేపు దోమల నిర్మూలన కార్యక్రమం

### - మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజ్లులులా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో గురువారం దోమల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజ్లులులా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొంటారని ఆయన చెప్పారు. దోమల నివారణలో భాగంగా విన్నమాల కాలువ మీద, కరెంటు ఆఫీస్ పక్కన నీరు నిలిచిన ప్రదేశంలో, డ్రోన్ సహాయంతో దోమల మందు స్ప్రే చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లె పంచాయితీ పరిధిలోని కల్లాడు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో జరిగిన రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయింపు నమోదు కార్యక్రమమును పర్యవేక్షించడానికి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు నాగపద్మిని మండల వ్యవసాయ శాఖ అధికారిని ఏవో సంధ్యాతో కలిసి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలంటే ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని స్పష్టం చేశారు. ఈ విశిష్ట గుర్తింపు కార్డు పొందిన రైతులకు ప్రభుత్వం పథకాలు సబ్సిడీలో పంట బీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ పెట్టుబడి సహాయం వ్యవసాయ యంత్ర పరికరాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పట్టణంలోనే హిందువులందరూ కలసి చత్రపతి శివాజీని ఊరేగింపు నిర్వహించడం జరిగింది. చత్రపతి శివాజీ శక్తి సాంస్కృతి స్వాతంత్ర్య పోరాటం అనే మూడు విలువలతో భారతీయులను నిలబెట్టిన మహనీయుడని కొనియాడారు. ఆయనను ప్రతి ఒక్కరూ నేటి తరం యువతీ యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జై చత్రపతి శివాజీ అంటూ నినాదాలు చేసుకుంటూ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ బాలాజీ లక్ష్మీపతి, గోవిందు, సుబ్రహ్మణ్యం, హిందువులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మొక్కవోనీ ధైర్యం, అపర రాజకీయ దురంధరుడు, ధీశాలి ఛత్రపతి శివాజీ జయంతిని పెద్దపంజాణి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ పటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక పెద్దపంజాణి తాసిల్దారు కార్యాలయం సమీపంలో గల మారెమ్మ దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. వడ్ల శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణే ధ్యేయం.. శివాజీ ఆదర్శం

### - ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



కుప్పం, మేజర్ న్యూస్: హిందూ ధర్మ రక్షణతోనే దేశ రక్షణ సాధ్యమని, ఈ విషయంలో ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని నరేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశంలో యథేచ్ఛగా గోహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని బలహీనం చేసే కుట్ర జరుగుతున్నదని వాపోయారు. హిందుత్వ శక్తులు బలపడితేనే హిందూ సమాజంతో పాటు దేశానికి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. దేశం కోసం, ధర్మం కోసం శివాజీ యుద్ధాలు చేశాడని, ఆయన ప్రేరణతోనే ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.కుప్పం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలును ఘనంగా జరుపుకున్నారు. బుదవారం కుప్పం పట్టణంలోని శివాజీ సర్కిల్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జై భవాని జై శివాజీ నినాదంతో హొరెత్తి బాణసంచా కాలుస్తూ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునా యువత పాల్గొన్నారు.

## మద్దాలకి త్రుటిలో తప్పిన ప్రమాదం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎగువ చావాలి జాతీయ రహదారిపై కార్ బోల్తాపడిన ఘటన చోటుచేసుకుంది.వివరాలు మేరకు పాలచురు గ్రామానికి చెందిన వైయస్సార్ సీపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాల సోమశేఖర్ రెడ్డి రోడ్డు ప్రమాదం తప్పించుకున్నారు. శ్రీకాళహస్తి నుండి నాయుడుపేట వెళు_న్న క్రమంలో ముందర ఉన్న లారీ ని ఓవర్ ట్రాక్ చేసే సమయంలో కార్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆయనకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.



## ఏబీసీ సెంటర్ ప్రారంభం



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించనున్నట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. నగరంలో వీధి శునకాలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్ వంటి కార్యక్రమాల నిర్వహణ కోసం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ వెహికల్ షెడ్ ఆవరణంలో ప్రత్యేక ఏబీసీ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఇందులో శునకాలకు శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్ చేయడానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. గురువారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , మేయర్ ఎస్ అముద ఈ సెంటర్ ను ప్రారంభించనున్నారు. ఏబీసీ కేంద్రంలో ఏర్పాట్లను బుధవారం కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్ పర్యవేక్షించారు.

## రానున్న వేసవిలో నీటి సమస్యను తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** బుధవారం స్థానిక ఎంపిడీవో కార్యాలయంలో ఎంపిడివో , మండల ప్రత్యేక అధికారి డి.ఈ.ఈ పిఆర్ గురవారెడ్డి పంచాయతి కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులతో త్రాగు నీరు మరియు శానిటేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కుమార్ మండలం లో 124 పంపులు పని చేయుచున్నాయని, ఏవైనా రిపేర్లు ఉత్పన్నమైతే వెంటనే రిపేరు చేసి వినియోగంలోకి తెచ్చుటకు సామాగ్రి అందుబాటులో ఉన్నాయని ప్రతి రోజు బోరు మెకానిక్ అన్ని గ్రామాలలో అవసరమైన చోట రిపేర్లు చేపడుతున్నారు అని అన్నారు. గత వారంలో మండలంలో 9 గ్రామాలలో త్రాగు నీరు పథకానికి సంబంధించిన రిపేర్లు చేపట్టబడినవి. మండలంలో ఏదైనా పంచాయతీలో త్రాగు నీటి బోర్లు రిపేరు అయితే 24 గంటల్లో రిపేరు చేసి త్రాగు నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కడా త్రాగునీటి సమస్య లేనందున ట్యాంకరు ద్వారా త్రాగునీటి సరఫరా చేయబడలేదు.త్రాగు నీటి బోర్లు చుట్టూ శుభ్రంగా ఉంచాలని ప్రజలందరూ కూడా దీనికి సహకరించి పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచుటకు సహకరించి తద్వారా అంటువ్యాధులు నివారించుటకు వీలుపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుసి మనోజ్ఞ యు ఆర్ డి రవి నాయక్ పంచాయతీ కార్యదర్శులు అశ్వత్ నారాయణ స్వాతి వనిత సుబ్రమణ్య రెడ్డి హరీష్ నరేష్ పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైసిపి నేత సోమశేఖర్ రెడ్డికి పరామర్శ

### - మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసిపి నాయకులతో కలిసి పరామర్శిం చారు. బుధవారం పెళ్లకూరు మండలం ఎగువచావాలి వద్ద మద్దాలి సోమ శేఖర్ రెడ్డి ప్రయాణిస్తు కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,మాజీ ఎన్ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, పార్టీనాయకులతో కలిసి నాయుడుపేటలోని మద్దాలి సోమశేఖర్ రెడ్డి నివాసానికి చేరుకుని పరామర్శించారు.అలాగే ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైసిపి నాయకులు బైనా మల్లిఖార్జునరెడ్డి, లింగారెడ్డి సురేష్ రెడ్డి, పలువురు నాయకులు సోమశేఖర్ రెడ్డిని పరామర్శించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పులిగుంటీశ్వర స్వామి దేవాలయం వద్ద మహాసముద్రం రామకృష్ణారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్, చిత్తూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు అపోలో హాస్పిటల్ వైద్యాధికారులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో మొత్తం 156 అన్ని రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే పులిగుండు వద్ద మహాసముద్రం దినేష్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంకు మంచి స్పందన వచ్చింది. 20 మంది యువకులు 300 మిల్లీల చొప్పున రక్తం దానం చేశారు. చిత్తూరు మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర రెడ్డి శిబిరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మహాసముద్రం ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. ఇదే పులిగుండు వద్ద ఏప్రిల్ లో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, వైసిపి మాజీ మండల కన్వీనర్ సురేష్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తి నాయుడు, సర్పంచులు దూది వెంకటేష్, జయ చంద్రారెడ్డి, వైద్యాధికారులు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఈ.ఎస్.ఐ. వైద్య సేవలు అభివృద్ధి చేసేందుకు

# మరన్నీ చర్యలు తీసుకుంటా

**- రాష్ట్ర కార్మిక, బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి.సుభాష్**
**- తిరుపతి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్టంలో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకొంటున్నట్టు రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు,బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి. సుభాష్ ప్రకటించారు. ఆయన బుధవారం మధ్యాహ్నం తిరుపతి కార్మిక రాజ్య బీమా (ఈ. ఎస్. ఐ )ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అవుట్ పేషెంట్ బ్లాక్, అత్యవసర విభాగం, ఓ. పి. రిజిస్ట్రేషన్ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు. గత సంవత్సరం నవంబర్ లో ఆసుపత్రి సందర్శన కు వచ్చినప్పుడు వున్న అవుట్ పేషెంట్స్ నమోదు సంఖ్య 150 నుండి ప్రస్తుతం 350 వరకు పెరగడం పై,అలాగే, ఇన్ పేషెంట్స్ అడ్మిషన్స్ సంఖ్య 30 నుండి 53 వరకు పెరగడం పై కూడా సంతృప్తి వ్యక్త పరిచారు. అలాగే పేషెంట్స్ కు గత 5 ఏళ్లుగా సక్రమంగా లేని ల్యాబ్ కిట్స్, రీ ఏజెంట్స్, ఇతర పరికరాలను సుమారు 5 లక్షల తన సొంత ఖర్చుతో సమకూర్చడం పై, ఇతర సేవలు సమకూరడంపై ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు ను అభినందిస్తూ దుస్సాలువతో సన్మానం చేశారు. రాష్టము లోని ఇతర ఆసుపత్రి లు, డిస్పెన్సరీ లు తిరుపతి ఆసుపత్రి ని ఆదర్శంగా తీసుకొని రాష్టము లో సిబ్బంది పనిచేస్తూ కార్మికులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి వాసంశెట్టి. సుభాష్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. గత ఆరు సంవత్సరాలకు పైగా రాయలసీమ, నెల్లూరు లాంటి జిల్లాల ఈ. ఎస్. ఐ. కార్మికులకు అందని ద్రాక్ష గా వున్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి సెకండరీ, టెరిషరీ రేఫరల్ వైద్య సేవలు.. మరి కొన్ని రోజుల్లో అందుబాటులోకి రానున్నాయని మంత్రి పేర్కొంటూ, ఇందుకు ప్రత్యేక కృషి చేసిన రాష్ట్ర బీమా వైద్య శాఖ డైరెక్టర్ వి. ఆంజినేయులు, ఈ. ఎస్. ఐ. కార్పొరేషన్ సంస్థ విజయవాడ రీజినల్ డైరెక్టర్ , తిరుపతి ప్రాంతీయ అధికారులకు అభినందనలు తెలిపారు. అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్నీ ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి లలో కార్మికులకు మెరుగైన ల్యాబ్ సర్వీస్ లు, ఇన్ పేషెంట్స్ సేవలు అందించేందుకు అన్నీ చర్యలు తీసుకొంటున్నట్టు మంత్రి సుభాష్ పేర్కొన్నారు. అలాగే, రాష్ట్ర బీమా వైద్య శాఖ లో గత 15 ఏళ్లుగా భర్తీ కి నోచుకోని నర్సింగ్, పారా మెడికల్ పోస్టుల భర్తీ కి చర్యలు తీసుకొంటున్నట్టు ఆయన చెప్పారు. %జూ×% లో ఎటువంటి అలసత్వం ను సహించమని, అలాగే కష్టపడి సంస్థ అభివృద్ధి చేసేవారిని మరిచేది లేదని ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి నా వైపునుండి అన్ని తొందరలో సమకూర్చి మళ్ళీ కలుస్తానని చెప్పారు. ఈ తనిఖీ సందర్భంగా మంత్రి వెంట ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు, సి. ఎస్. ఆర్. ఎం. ఓ. డాక్టర్. AVS ప్రసాద్ తదితరులు వున్నారు.

# మీరు వచ్చారుగా.. ఇక ఏ టెన్షన్ లేకుండా చదువును కొనసాగిస్తాం

**- మంత్రి లోకేష్‌కు మహిళా వర్సిటీ విద్యార్థినుల కృతజ్ఞతలు**
**- ఇకపై సెమిస్టర్ వారీగా రీఎంబర్స్ మెంట్ సొమ్ము విడుదలచేస్తాం**
**- రీసెర్చ్, ఇన్నొవేషన్స్ పై దృష్టిపెట్టి మంచి పేరు తీసుకురండి**
**- సంస్కరణల కోసం జగన్‌పై కంటే చంద్రబాబుతో 3రెట్ల పోరాటం**
**- పద్మావతి ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థినులతో మంత్రి లోకేష్ భేటీ**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు వస్తాయో, రావోనన్న ఆందోళనతో చదువుపై దృష్టి పెట్టలేని పరిస్థితులు ఉండేవి, మీరు అధికారంలోకి వచ్చాక బకాయిలు లేకుండా ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్ము జమ చేస్తుండటంతో టెన్షన్ లేకుండా చదువుకోగలుగుతున్నామని పద్మావతి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పద్మావతి యూనివర్సిటీ అధునాతన ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన అనంతరం ట్రిపుల్ ఈ 3వసంవత్సరం విద్యార్థినుల తరగతి గదిని సందర్శించిన లోకేష్...వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరికి చెందిన మేఘన మాట్లాడుతూ మీ తాత ఎన్టీఆర్ హయాంలో తిరుపతిలో మహిళా వర్సిటీ ఏర్పాటుచేశారు, రాష్ట్ర విద్యా మంత్రిగా మా సమస్యలపై మీరు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ఆనందంగా ఉంది, గతంలో రీఎంబర్స్ మెంట్ సొమ్ము ఎప్పుడు వస్తుందో, అసలు వస్తుందో, రాదోనన్న ఆందోళనకు గురయ్యేవాళ్లం, మీ ప్రభుత్వం వచ్చిక మొదటి సెమిస్టర్ కు సంబంధించిన సొమ్ము బకాయి పెట్టకుండా విడుదల చేయడం ఆనందంగా ఉంది, గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా విడుదల చేయాల్సిందిగా కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇకపై ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును సెమిస్టర్ వారీగా విడుదల చేస్తాం, గత ప్రభుత్వం సుమారు రూ.4వేల కోట్ల రూపాయల రీఎంబర్స్ మెంట్ బకాయిలు పెట్టి వెళ్లింది. రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడ్డాక విడదల వారీగా గత బకాయిలను కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతికి చెందిన విజయలక్ష్మి అనే విద్యార్థిని మాట్లాడుతూ... ఇంజనీరింగ్ పూర్తయ్యాక వివిధ అనుబంధ కోర్సులు నేర్చుకోవడానికి పెద్దఎత్తున ఖర్చుచేయాల్సి వస్తోంది. యూనివర్సిటీలోనే ఉద్యోగాలకు అవసరమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ...టెక్నాలజీలో ర్యాపిడ్ గా మార్పులు వస్తున్నాయి. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకునేలా విద్యార్థినులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉన్నత విద్యావిభాగాన్ని బలోపేతం చేస్తున్నాం, ఇటీవలే విద్యాధికుడైన చైర్మన్ ను నియమించామని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎపి విద్యార్థులు రాణించేలా యూనివర్సిటీ విద్యావిధానంలో సమూల మార్పులు తెస్తామని తెలిపారు. ప్రభుత్వంతోపాటు ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యను కూడా సమాంతరంగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని లోకేష్ చెప్పారు. మౌనిక అనే విద్యార్థిని మాట్లాడుతూ విద్యతోపాటు స్పోర్ట్స్ కు కూడా ప్రోత్సాహం కల్పించాలని కోరారు. విద్యాబోధన ఎలా ఉందని మంత్రి లోకేష్ ఆరాతీయగా, వర్సిటీలో టీచింగ్ చాలా బాగుందని చెప్పారు. రాజకుమారి అనే విద్యార్థిని మాట్లాడుతూ... వర్సిటీలో అందించే ఆహారం కొంచం ఇబ్బందికరంగా ఉంది, మార్పులు చేయాలని కోరారు. 2వారాల్లో సరిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. వర్సిటీలో ఏర్పాటుచేసిన కొత్త ఇండోర్ స్టేడియంలో 20రోజుల్లో అధునాతన పరికరాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వర్సిటీలో ట్రిపుల్ ఈ విద్యను అభ్యసించిన వారికి ప్లేస్ మెంట్స్ 36శాతం మందికే వచ్చాయి, ఈ విషయంలో శ్రద్ధ వహించాలని విద్యార్థినులు కోరారు. ట్రిపుల్ ఈ విద్యార్థులకు ఐటిలో శిక్షణ ఇవ్వాలని విద్యార్థినులు విజ్ఞప్తిచేశారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లో సైతం మంచి అవకాశాలు ఉన్నాయి, రీసెర్చ్, ఇన్నొవేషన్స్ పై దృష్టి పెట్టండి. యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి లభించేలా అధునాతన ఆవిష్కరణలు చేయాలని కోరారు. కడపకు చెందిన సరీమ్ మాట్లాడుతూ వర్సిటీ హెల్త్ సెంటర్ లో జనరల్ డాక్టర్ తోపాటు సైకాలజిస్ట్ ను కూడా ఏర్పాటుచేయాలని అన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జీవితం అన్నీ మనం అనుకున్నట్లుగా ఉండవు, ఒడిదుడుకులు, అవాంతరాలు ఉంటాయి. నేను 2019లో మంగళగిరిలో ఓటమి చెందినపుడు బాధపడ్డా. తర్వాత ప్రజల్లో మమేకమై అయిదేళ్లు సేవచేశా. రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీతో అక్కడి ప్రజలు తనను గెలిపించారని అన్నారు. శిరీష అనే విద్యార్థిని మాట్లాడుతూ ట్రిపుల్ ఈ లో 70 మంది వరకు విద్యనభ్యసిస్తున్నాం. ఉద్యోగావకాశాలు తక్కువగా ఉంటున్నాయి. తాము 4వసంవత్సరం కోర్సు పూర్తిచేసే లోగానే వివిధ ఉద్యోగాలకు సంబంధించిన కోచింగ్ ఇప్పించండి. ప్లేస్ మెంట్ కౌన్సిలింగ్ కు ముందే తమకు శిక్షణ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. లైబ్రరీలో సరిపడా పుస్తకాలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేశారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ట్రిపుల్ ఈ విద్యార్థినుల ప్లేస్ మెంట్స్ కు ఎటువంటి ఢోకా లేదు. రేణిగుంట, కడపల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటుచేశాం. కొత్తపరిశ్రమలు రావడానికి అవసరమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం. డిజైనింగ్ కు సంబంధించిన యూనిట్లు కూడా వస్తున్నాయని చెప్పారు. హాస్టల్ లో సోలార్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని పలువురు విద్యార్థినులు కోరారు. హాస్టల్, తరగతి గదుల్లో మరమ్మతులు వచ్చినపుడు వెనువెంటనే చేపట్టాలని అన్నారు. విద్యార్థినులు చెప్పిన సమస్యలు అన్నింటినీ నోట్ చేసుకున్నారు ,రాబోయే మూడునెలల్లో అన్ని యూనివర్సిటీల్లో నిర్మాణాత్మకమైన మార్పులు తెస్తామని, విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం తాను జగన్మోహన్ రెడ్డిపై చేసిన పోరాటం కంటే 3రెట్లు అధికంగా చంద్రబాబు తో పోరాడుతున్నానని చెప్పారు. సంస్కరణల అమలుకు విద్యార్థినులు అందించిన ఫీడ్ బ్యాక్ తమకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.

# ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**- పిహెచ్‌సిలలో రాత్రి వేళల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా**
**- మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సమయ పాలన పట్ల నిర్లక్ష్యం వీడాలి**
**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో మెడికల్ ఆఫీసర్ లు సిబ్బంది బాధ్యతాయుతంగా వారి విధులను నిర్వర్తించాలని విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన యెడల కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను హెచ్చరించారు. బుధవారం జిల్లాసచివాలయం లోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, బంగారు పాల్యం సిహెచ్ సి లు, ఏరియా ఆసుపత్రులు, పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నదని ఇందుకు అనుగుణంగా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది వారి పనితీరు బాధ్యతా యుతంగా ఉండా లని ఆదేశించారు. జిల్లాలోని పి హెచ్‌సిలలో రాత్రి వేళల్లో ఆరోగ్య సిబ్బంది ఉన్నది లేనిది జిల్లా యంత్రాంగం క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతున్నదని,రాత్రి వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిఎంఅండ హెచ్‌ఓను కలెక్టర్ ఆదేశించా రు. మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ వేస్తున్నది లేనిది పరిశీలిస్తున్నారా లేదా ప్రతి పిహెచ్‌సిలో ఓపి ఎంత, ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వే యడం సమయ పాలన, వారు అందించే సేవలు సంబంధిత అంశాలపై పిహెచ్‌సిల వారీగా మెడికల్ ఆఫీసర్లతో ఆ పిహెచ్ సి పరిధిలో వస్తున్న కేసులు వివరాలు అందించే వైద్య సేవల పై సమీక్షిస్తారని, అందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పీహెచ్‌సిలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఏ ఎన్‌ఎంలు, వస్తున్నది లేనిది వారుచేస్తున్న విదుల విషయమై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధారాణి, డిసిహెచ్‌ఎస్ ప్రభావతి అన్ని ఆసుపత్రుల సూపరిం టెండెంట్‌లు, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మదనపల్లి వాస్తవ్యులు శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కాలేజ్ అధినేత రాటకొండ గురు ప్రసాద్. స్వామి అమ్మవార్లకు వారికి పట్టు వస్త్రాలను బుధవారం సమర్పించారు. పట్టు వస్తాలను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232